నిర్మల్‌టౌన్ : జెండా ఎగురవేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఎదులాపురం :బైక్ ర్యాలీ తీస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

కడెం:నినాదాలు చేస్తున్న నాయకులు

ఘనంగా మే డే

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా మే డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ, సీపీఐ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, కార్మిక సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు, కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేశారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కుల సాధనకు మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని, లేబర్‌కోడ్‌ల రద్దు, ఎనిమిది గంటల పనిదినం పునరుద్ధరణకు పోరాడుదామన్నారు. ఆదిలాబాద్‌లోని సీఐటీయూ, మున్సిపల్ కార్యాలయంలో, ఏఆర్‌ఎస్ రాంనగర్, ఆర్టీసీ డిపో, రిమ్స్‌లో జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, ఆదిలాబాద్‌లోని కుమ్రం భీం భవనంలో ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, గుడిహత్నూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే ఉస్మాన్, నేరడిగొండలోని బస్‌స్టాప్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మండలాధ్యక్షుడు గడ్డం మల్లేశ్ , సీఐటీయూ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్, : తాంసిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, ఇంద్రవెల్లి మండలంలో ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధనోరా(బీ), శంకర్‌గూడ, దేవాపూర్, ముత్నూర్, తెలంగాణ తల్లి చౌక్, మార్కెట్ కమిటీ యార్డు గేట్ ఎదుట కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, నిర్మల్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా మాజీ అధ్యక్షురాలు సుజాత, భగత్‌సింగ్ భవన్ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి రాజన్న, మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్మన్ గంప్రత్ ఈశ్వర్ , నిర్మల్‌లో టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి శంకర్, భైంసాలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్, బీడీ కామగార్ యూనియన్ సుంకెట మహేశ్ బాబు, అధ్యక్షుడు కానోల్ల సందేశ్ జెండా ఎగురవేశారు. ఉట్నూర్ మండలం లక్కారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను జిల్లా జీవ వైవిధ్య కమిటీ సభ్యుడు మర్సుకోల తిరుపతి శాలువాతో సన్మానించారు.

-ఆదిలాబాద్/నిర్మల్ జిల్లా నమస్తే నెట్‌వర్క్, మే 1

ఇంద్రవెల్లి: జెండా ఎగురవేస్తున్న భవన నిర్మాణ సంఘం మండలాధ్యక్షుడు మడావి నగేశ్

భైంసా: జెండా ఎగురవేస్తున్న బీడీ కామగార్ యూనియన్ అధ్యక్షుడు సందేశ్

ఎదులాపురం : మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

తాంసి: జెండా ఎగుర వేస్తున్న నాయకులు

ఖానాపూర్: బైక్ ర్యాలీ తీస్తున్న ఏఐటీయూసీ నాయకులు

దిలావర్‌పూర్: నర్సాపూర్(జీ)లో మాట్లాడుతున్న రాంకిషన్‌రెడ్డి

లోకేశ్వరం : మాట్లాడుతున్న లోలం శ్యాంసుందర్

అభివృద్ధిని గుర్తించి బీఆర్ఎస్‌ను గెలిపించండి

- ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్
- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ శ్రేణులు

ఖానాపూర్: ప్రచారం చేస్తున్న ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్

ఖానాపూర్, మే 1 : బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఓటర్లను కోరారు. బుధవారం ఖానాపూర్ శివారులోని కుమ్రం భీం చౌరస్తాలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, మారుమూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం, మౌలిక వసతులు కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఖలీల్, నారాయణ, రాజు, శ్రీనివాస్, ప్రదీప్, రాజ గంగన్న, సుమన్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేద్దాం.. బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం

దిలావర్‌పూర్, మే 1 : అందరూ కలిసికట్టుగా పని చేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించుకుందామని బీఆర్ఎస్ నిర్మల్ నియోజక వర్గ సమన్వయకర్త రాంకిషన్‌రెడ్డి సూచించారు. బుధవారం సాంగ్వీ, నర్సాపూర్(జీ) గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో నుంచి వెళ్లిపోతున్న వారి గురించి ఆలోచించవద్దని, కష్టపడి పని చేసిన వారికి సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ సుభాష్‌రావు, జడ్పీటీసీ రామయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు పసీం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూమేశ్‌రెడ్డి, గంగారాం పాల్గొన్నారు.

బూత్ కమిటీ నాయకుల సమావేశం

లోకేశ్వరం, మే 1 : లోకేశ్వరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ కార్యకర్తల, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపునకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, మాజీ సర్పంచ్‌లు భుజంగ్‌రావ్ పటేల్, భీంరావ్ పటేల్, ముత్తన్న, దిగంబర్, ఉత్తమ్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, బండి ప్రశాంత్, నాయకులు గడ్డం శ్రీనివాస్ రావు, పాల గంగాధర్, అనిల్, ప్రవీణ్‌రావు, రాజు, సాయి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే నిండా మునిగినట్లే

కుభీర్, మే 1: పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మనం నిండా మునిగినట్లేనని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్ కొమ్రెవార్ ఓటర్లకు సూచించారు. మండలంలోని పల్సి, సిర్పెల్లి గ్రామాల్లో నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పాలనలో పల్లెలు, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రతి కార్యకర్త ఇంటింటికీ తెలియజేయాలని కోరారు. పలువురు యువకులు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, పల్సి బీఆర్ఎస్ నాయకులు భోజరాం పటేల్, రాజన్న, భూమన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.


కుభీర్: ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుడిహత్నూర్: మాన్కాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాన్కాపూర్, రాగాపూర్ గ్రామాల్లో ..

గుడిహత్నూర్, మే 1 : మాన్కాపూర్, రాగాపూర్ గ్రామాల్లో సర్పంచ్‌ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు తిరుమల్‌గౌడ్, నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేంద్రెన్యాను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, నాయకులు జాదవ్ రమేశ్, నారాయణ, సర్పే సోంబాయి, బేర దేవన్న, సంతోష్‌గౌడ్, పాటిల్ రాందాస్, జాదవ్ భీంరావ్, వెంకట్‌రావ్, ఖలీల్ పాల్గొన్నారు.

నేరడిగొండ, మే 1 : మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ జహీర్, నాయకులు మదన్‌సింగ్, కరణ్‌సింగ్, గులాబ్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విశాల్, నారాయణ, పాండు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

తాంసి(తలమడుగు), మే 1: మహిళలకు మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చి వారిని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ బోధ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్ అన్నారు. తలమడుగు మండలంలోని ఝరి గ్రామంలో ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, అభిరాం, ప్రకాశ్ జనక్, సంతోష్, పోచన్న, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

శంకర్‌తండాలో..

ఉట్నూర్ రూరల్, మే 1: శంకర్‌తండా గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ కూలీలను కలిసి కరపత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జాదవ్ వసంత్, గోప్లే న్యాను, రౌఫ్ పాల్గొన్నారు.

గోమూత్రిలో..

తాంసి(భీంపూర్), మే 1 : భీంపూర్ మండలం గోమూత్రి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుధాకర్, వైస్ఎంపీపీ గడ్డం లస్మన్న, కన్వీనర్ నాగయ్య, నాయకులు వేణు, నరేందర్ పాల్గొన్నారు.

నిగ్వ, పొంగర్‌పాడ్, మోల గ్రామాల్లో

కుభీర్, మే 1: మండలంలోని నిగ్వ, పొంగర్‌పాడ్, మోల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకురాలు, ప్రముఖ వైద్యురాలు చైతన్య కొమ్రెవార్ కేసీఆర్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ చేసిన మోసాలను మహిళలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దొంతుల దేవీదాస్, నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీనాయక్‌తండా, జల్లుగూడలో..

బజార్‌హత్నూర్, మే 1 : మండలంలోని లక్ష్మీనాయక్‌తండా, జల్లుగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భగత్ వినోద్ నాయకులు రాజారాం, సాయన్న, చైతన్య, ఉపేందర్, రమణ పాల్గొన్నారు.

ముథోల్ మండలంలో..

ముథోల్, మే 1 : తరోడా, రాంటెక్, మచ్కల్, చించాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు.

దేవుల్‌నాయక్ తండా, సాత్‌నంబర్‌లో..

ఇచ్చోడ, మే 1 : దేవుల్‌నాయక్ తండా, సాత్‌నంబర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు గాడ్గె సుభాష్, గణేశ్, పాండు పాల్గొన్నారు.

ఇచ్చోడలో..

నేరడిగొండ: బుగ్గారంలో ..

బజార్‌హత్నూర్ : లక్ష్మీనాయక్‌తండాలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ముథోల్ మండలంలో...

తాంసి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉట్నూర్‌రూరల్ : శంకర్‌తండాలో కూలీలకు కరపత్రం అందించి ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

బీజేపీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు


మాట్లాడుతున్న అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడె గజేందర్

తాంసి, మే 1 : బీజేపీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని బోధ్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. బుధవారం పొన్నారి గ్రామంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, కప్పర్ల ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సంతోష్, మాజీ సర్పంచ్ నారాయణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సుందరయ్యకు ఘన నివాళి

నిర్మల్ టౌన్, మే 1 : జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో కమ్యూనిస్టు నేత పుచ్చపల్లి సుందరయ్య జయంతిని బుధవారం నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భారతి చంద్రకళ, శైలజ, నవీన్ పాల్గొన్నారు.

పెంబి అన్ని రంగాల్లో ముందుండాలి

పెంబి, మే 1 : పెంబి మండలం నీతి ఆయోగ్ కింద ఎంపికైనందున అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పీహెచ్‌సీ భవనం, పీహెచ్‌సీలోని పలు రికార్డులు, వేణునగర్‌లో నర్సరీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాస్పిరేషనల్ బ్లాక్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మండల స్థాయి అధికారులు ఐక్యమత్యంతో పెంబి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో రత్నాకర్‌రావు, సీడీపీవో సరిత, ఏపీఎం గంగారెడ్డి, ఏఈవోలు, ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

వేసవి శిబిరం

భైంసా, మే 1: భైంసాలోని వివేకానంద ఆవాసంలో వేసవి శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయానంద్, కృష్ణ దాస్, దామోదర్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

గుడిహత్నూర్, మే 1 : నర్సరీల్లో మొక్కల పెంపకంపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ అన్నారు. తోషం గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీని బుధవారం ఆమె పరిశీలించారు. ఆమె వెంట డీఎస్పీవో ఫణింధర్, పీడీ సాయన్న, ఎంపీడీవో అబ్దుల్ హై, ఎంపీవో సుధీర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లావణ్య ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899

NT-311845-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ఎన్నికల సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలి

నిర్మల్ టౌన్, మే 1 :పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు అన్ని వసతులు కల్పించాలని పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ ఆ సంఘం నాయకులు సాయన్న, రాంమోహన్, మమత, మధుసూదన్ ఉన్నారు.

రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

సోన్, మే 1: రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. సోన్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. అనంతరం న్యూవెల్మల్ బొప్పారం, కడ్తాల్‌లోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో సురేశ్, ఎంపీవో కలీం, ఏపీఎం గంగా మణి, ఏపీవో మంజుల, సీసీలు ఉన్నారు.

ఆధ్యాత్మిక మార్గాన్ని అలవార్చుకోవాలి

బజార్‌హత్నూర్, మే 1 : ఆధ్యాత్మిక మార్గాన్ని అలవార్చుకోవాలని బోధ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గులాబ్‌తండా గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, భక్తుల పాల్గొన్నారు.

కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేది బీజేపీ

నార్నూర్, మే 1 : కుల, మతాల మధ్య బీజేపీ చిచ్చు పెట్టి దేవుళ్ల పేర్లతో రాజకీయం చేస్తున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు లొకండే దేవ్‌రావ్ ఇంటి ఆవరణలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

నిర్మల్ టౌన్, మే 1: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతానికి సంబంధించిన వివరాలు పంపాలని ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లు, రెండో విడుత ఈవీఎంల ర్యాండమైనషన్ వివరాలు, ఓటర్ గుర్తింపు స్లిప్పుల పంపిణీ, హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే 62 శాతం ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేశామన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తొలి విడుతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. జిల్లాలో ఈ నెల 3, 4వ తేదీల్లో హోం ఓటింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, డీఆర్‌వో భుజంగ్‌రావ్, నిర్మల్, భైంసా, ఉట్నూర్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, జివాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో రవీందర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్, డీపీఆర్‌వో విష్ణువర్ధన్. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, ఉపాధి కల్పన శాఖ అధికారి రాములు, ఈడీఎం నదీం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెత్తాచెదారం తొలగింపు

దస్తురాబాద్ : చెత్తను తొలగించిన సిబ్బంది

దస్తురాబాద్, మే 1 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో అపరిశుభ్రత వాతావరణంపై మంగళవారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సిబ్బందితో కార్యాలయ పరిసరాలలో నిండి ఉన్న చెత్తాచెదారం, నెల రాలిన ఆకులను తొలగించి శుభ్రం చేయించారు.

మోదీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

ఇచ్చోడ, మే 1 : దేశ ప్రధాని నరేంద్రమోదీ ఆందోల్ సభలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మాల సంఘాల ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు శాంతాపురి రాజేశ్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఐక్యంగా ఉన్నారని, అనవసరంగా దళితులను విడదీయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మైల మహేశ్‌కుమార్, తొగరి రాజశేఖర్, బత్తుల శివప్రసాద్, బొజ్జ రాజేందర్, మైల వంశీ, ఇదుళ్ల రాకేశ్ పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ ప్రారంభం వేడుకలు

పూజలు చేస్తున్న భూక్యా జాన్సన్‌నాయక్

ఇంద్రవెల్లి, మే 1: ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బజార్ గల్లీ, హనుమాన్‌నగర్‌లో హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయ ప్రారంభోత్సవ వేడుకలకు వచ్చిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్‌శంకర్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్, ఆయా పార్టీల నాయకులతో పాటు ప్రజాప్రతినిధులను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు.

తాటిచెట్టుపై నుంచి పడి ఒకరి మృతి

ఖానాపూర్ రూరల్, మే 1: ఖానాపూర్ మండలం బాదనకుర్తి గ్రామనికి చెందిన మున్యాల శంకర్(48) ఉపాధి కోసం తాటి ముంజలను విక్రయించేవాడు. బుధవారం తాటి చెట్టుపై నుంచి జారి కింద పడడంతో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.